17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
24 ఆదివారం, మార్చి 2024
పేజీలు: 08

## శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలు

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప కలెక్టరేట్ మేజర్న్యూస్ :కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతిఒక్కరూ సహక రించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియ జేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రకటన దృష్ట్యా.. సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా నిరోధించడానికి, 144 సెక్షన్ ను ఆమలులోకి తీసుకురా వడం జరిగిందన్నారు. ఎన్నికలను శాంతియుతంగా నిర్వహిం చేందుకు మరియు ప్రశాంతతకు భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలను ముందస్తుగా నిరోధించడానికి సహేతుకమైన ఆంక్షలను అమలు చేయడం అత్యవసరం అయిందన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని సెక్షన్ 144 కింద ఈ క్రింది ఆదేశాలను సూచిస్తూ ఉత్తర్వును జారీ చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ 144 సెక్షన్ ఉత్తర్వులను జిల్లా, డివిజనల్ మండల స్థాయి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాల యాలు, అలాగే ఇతర బహిరంగ ప్రదేశాలు, పోలీసు స్టేషన్ల నోటీసు బోర్డులపై ప్రదర్శించబడుతుం దన్నారు

# రెవెన్యూ మాయాజాలం

## ముగ్గురు బలి

### న్యాయం జరగక కుటుంబం ఆత్మహత్య

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన కడప డిఎస్పీ షరీఫ్





ఒంటిమిట్ట మేజర్న్యూస్: ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలో నివాసం ఉంటున్న పాల. సుబ్బారావు(45), పాల .పద్మావతి (35), పాల. వినయ(17) వీరు ముగ్గురు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల ద్వారా తెలిసిన వివరాల మేరకు పాల. పద్మావతి, తన కూతురు వినయ ఇంట్లో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అదేవిధంగా పద్మావతి భర్త సుబ్బారావు ఒంటిమిట్ట సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియ వచ్చింది. ప్రధానంగా ఆత్మహత్యకు గల కారణం మృకుండాశ్రమం వద్ద సర్వే నెంబర్ 21 87 /2 లో 3.10 సెంట్లు మృతుడు పాల.సుబ్బారావు తండ్రి వెంకటాచలపతి పేరుతో డి.కే. టి ల్యాండ్ ఉందని ఈ స్థలాన్ని కట్టా. శ్రావణి అనే మహిళ పేరుతో ఆన్లైన్ జరిగిందని వారు వైసిపి పార్టీకి చెందిన వారు కావున వారిని ఎదిరించలేక అప్పటి ఒంటిమిట్ట తాసిల్దార్ శిరీష కు ఫిర్యాదు చేయడంతో ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంతో రెవెన్యూ అధికారులు మోసం చేసినట్లు భూమి రికార్డులు తారుమారు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. ఆర్థిక పరిస్థితి వల్ల అప్పులు కావడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో కుటుంబము అందరూ ఆత్మహత్య చేసుకున్నట్లుగా మరణ వాంగ్మూలంలో స్వహస్తాలతో వ్రాయబడిన లేఖ సంఘటనా స్థలివద్ద దొరికినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసు కున్న కడప డిఎస్పి షరీఫ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు తదితర పోలీసు సిబ్బంది స్థలానికి చేరుకొని పరిశీలించి ఆత్మహత్య గల కారణాలను తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కడప డిఎస్పి షరీఫ్ పాత్రికేయులతో మాట్లా డుతూ పోలీసుల విచారణలో తెలిసిన సమాచారం మేరకు సంఘటన స్థలం వద్ద దొరికిన మరణ వాంగ్మూలం లెటర్ మేరకు కేసు నమోదు చేసి మృత దేహాలను పంచనామా నిమిత్తం కడప రిమ్స్ కు తరలించడం జరిగిం దన్నారు. ఏదేమైనప్పటికీ తమ విచారణలో అన్ని విష యాలు బయట పడతాయని తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు.

## యువత భవితను చిదిపేస్తున్న డ్రగ్ మాఫియా

### తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



5 లో

## ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

### ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగితే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి కలెక్టరేట్, మేజర్న్యూస్: జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు.శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎం సి సి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పమన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ పని చేయాలన్నా తప్ప కుండా పర్మిషన్ ఉండాలన్నారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించడం, మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయడం, అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం, వంటివి నిషిద్ధమన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయా లన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసిసి వైలేషన్స్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మిగతా 5 లో

## సిద్ధం సభకు భారీఎత్తున తరలిరావాలి:రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ఈనెల 27వ తేదీన ప్రొద్దుటూరులో జరగనున్న మేమంతా సిద్ధం సభకు ఒక ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి లక్ష మందిని ప్రజలను సమీకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకడప పార్లమెంటు కు సంబంధించిన ఏడు నియోజక వర్గాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు ఈ సభకు తరలి వస్తారన్నారు.అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి లక్ష

మిగతా 5 లో

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన సదస్సు




యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలమాకురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వివేకానంద ప్రవేట్ పాఠశాల నందు ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా శనివారం హెల్త్ ఎడ్యుకేటర్ నాగముని రెడ్డిర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మైకో బ్యాక్టీరియా ట్యూబ ర్కుసిన్ అనే బ్యాక్టీరియా వలన సేవాది వస్తుందని ఈ వ్యాధి అనేది దిగి నప్పుడు గాలి తుమ్ముర్ల ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు బరువు తగ్గుట జ్వరం లక్ష ణాలు ఉంటే వెంటనే కల్లె పరీక్ష చేయించుకుని నిర్ధారించుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ క్షయ వ్యాధి అనేది ఊపిరితిత్తులకు వస్తుందని, వస్తుందని 6 నెలలు మందులు వాడితే చేవ్యాధి నివారించవచ్చునని తెలిపారు. సే వ్యాధిగ్రస్తులకు ఆరు నెలల మందుల సమయంలో పోషకాహారంతో పాటు 500 రూపాయలు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వై జర్ సుభద్రమ్మ, ఏఎన్ఎం పుల్లమ్మ ఆశ వర్కర్లు కార్యకర్తలు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు అభినందన సభ



గోపవరం మేజర్‌న్యూస్:శనివారము ఉదయం 11 గంటలకి బద్వేలు డిపో గ్యారేజ్ నందు ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిపో మేనేజర్ జె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపో అబి వృద్ధికి అనగా డీజిల్ మరియు ఆదాయం కార్గో వివిధ అంశాలలో సంస్థను అభివృద్ధి బాటలో ఉద్యోగులందరూ సమిష్టి కృషి చేయాలని అలాగే ప్రతి ఉద్యోగి లో పోటీ తత్వం ఉండాలని మనం చేసే ప్రతి పని చేయాలని సత్ఫలితాలు సాధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలోఉత్తమ ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లకు అధిక ఆదాయం సంపాదించిన కండక్టర్లకు ప్రశంస పత్రం మరియు బహుమతులు ఇవ్వడం జరిగింది ఉత్తమ ఫలితాలు సాధించిన డ్రైవర్లు డి.సి. బాబయ్య స్టాఫ్ నెంబర్(41 19 77) ఎస్.కె. సాహెబ్ స్టాఫ్ నెంబర్(41 14 51) జి. ఎన్. కుమార్ స్టాఫ్ నెంబర్ (41 19 26) పి.ఎం.భాష స్టాఫ్ నెంబర్ (41 34 60)కండక్టర్లు టి.ఆర్డి. రెడ్డి స్టాఫ్ నెంబర్ (40 24 65) బి. వెంకటేశ్వర్లు స్టాఫ్ నెంబర్(41 21 62) బి. గంగాధర్ స్టాఫ్ నెంబర్(40 48 81) బి.మధుసూదన్ స్టాఫ్ నెంబర్ (41 12 20 )లకు ఉత్తమ ప్రశంస పత్రాలు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బి.ఎస్. నాయక్ ఎస్ టి ఐ టి. శివప్రసాద్ (ఎం సి) మరియు ఉద్యోగులు పాల్గొనడం జరిగింది

### నూతనంగా ఇద్దరు కార్యదర్శులు బాధ్యతలు...

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలో గత కొంతకాలంగా పలు పంచాయతీలకు కార్యదర్శులు లేక అభివృద్ధి పనులు ఇన్చార్జుల తో కొనసాగిస్తున్నారు. ఈ కోవలో మండలానికి ఇరువురు కార్యదర్శులు కడప జిల్లా నుండి బదిలీపై వచ్చినట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. తంబళ్లపల్లె పంచాయతీకి సుబ్రహ్మణ్యం, కోసువారిపల్లి పంచాయతీకి మద్దిలేటి రెడ్డి లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శులు రాకతో సంబంధిత సర్పంచులు నీలూఫర్, విజయలక్ష్మి, మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, కరీం తోబాటు కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, సచివాలయ సిబ్బంది వారిని స్వాగతించారు. నూతన కార్యదర్శులు మాట్లాడుతూ తమ పంచాయతీలు అభివృద్ధి కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, సచివాలయ సిబ్బంది సహకారంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## అంగన్‌వాడి వర్కర్స్‌కు అవగాహన కార్యక్రమం




కొండాపురం మేజర్ న్యూస్: కొండాపురం మండలం నందుగల అంగన్‌వాడి వర్కర్స్ కి భేటీ బచావో బేటి పడవో కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ బాలల సంబంధించిన చట్టాల పైన ప్రతి అంగన్వాడి కార్యకర్త అవగాహన కలిగి ఉండాలని, ఆడపిల్లలను గౌరవించాలని ఆడపిల్లల జననాన్ని ప్రోత్సహించాలని, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయిం చటం నేరమని వీటిని ప్రోత్సహించిన, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న ,చేసిన వారు శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేష్ పిల్లలు మరియు మహిళల రక్షణ కోసం ఉన్నటువంటి హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించడంతోపాటు గ్రామస్థాయిలో ఉన్న అడల్ట్స్ పిల్లల డేటాను ప్రతి అంగన్వాడి సెంటర్లో కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

# రాజంపేట సీటు జనసేనకే కేటాయించాలి

**-నియోజకవర్గంలో జనసేనకు బలమైన కేడర్**

**- జనసేన సమన్వయ కర్త అతికారి దినేష్**



రాజంపేట మేజర్‌న్యూస్:రాజంపేట అసెంబ్లీ టికెట్ జనసేన పార్టీకి కేటాయించాలని, నియోజకవర్గంలో పార్టీకి బలమైన కేడర్ ఉందని, అవకాశం ఇస్తే సత్తా చాటుతామని జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల ప్రణాళిక పట్ల అతికారి దినేష్ దిశా నిర్దేశం చేశారు. మన్నూరు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని సూచించారు. వైసిపి నిరంకుశ పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించడానికే తమ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తులు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. అధికారం, పదవుల కన్నా రాష్ట్ర భవిష్యత్తే పవన్ కళ్యాణ్ ఆకాంక్ష అని, అభిమానులు ఈ విషయం అర్థం చేసు కోవాలని కోరారు. రాజంపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు తాము నిర్వ హించిన సేవా కార్యక్రమాలు, ప్రజలలో తమకున్న ఆదరణను గమనించి నియోజక వర్గ అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించి తనను అభ్యర్థిగా ప్రకటిస్తే రాజంపేట నియోజకవర్గం లో జనసేన జెండా ఎగురవేసి తీరు తానని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా రాజ కీయ సమీకరణలలో తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు ఏ పార్టీకి టికెట్ లభించినా తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని సూచించారు. జనసేనాని ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడిచి ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడమే మన ముందున్న లక్ష్యమని, ఇందుకోసం ప్రతి జన సైనికుడు పోరాడాలని సూచించారు. కూటమి గెలుపే అంతిమ లక్ష్యంగా మూడు పార్టీల కార్యకర్తలను, అభిమానులను సమన్వయం చేసు కుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళ వరలక్ష్మి నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు గుగ్గిళ్ళ నాగార్జున కొట్టే శ్రీహరి ఓబులేషు, జయరామయ్య, శ్రీరాములు, కత్తి సుబ్బ రాయుడు, ఇధాయత్, కళ్యాణ్, రాజా, కొండల గారి రవి, మస్తాన్ రాయల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## పాత ములకలచెరువులో పోలీసులు కార్డెన్ సర్చ్



ములకలచెరువు,మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువులో శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి 8 గంటల వరకు శిక్షణ డిఎస్పి ప్రశాంత్ మరియు ఎస్సై తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఎస్ఎస్బి బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ నాకా బందీలో భాగంగా పోలీసుల హడావుడితో ఉలిక్కిపడిన గ్రామస్తులు నాకాబందీ అని విషయం తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. గ్రామంలో అనుమానిత వ్యక్తుల ఇంటిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ డిఎస్పి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా గ్రామాలలో చిన్న చిన్న విషయాలకే మనస్పర్ధలు పెంచుకొని, గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని గ్రామాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనబడిన ఎటువంటి విషయాలైనా తమ దృష్టికి తీసుకురావాలని శిక్షణ డిఎస్పి ప్రశాంత్ తెలిపారు

# బేటి బచావో బేటి పడావో




జమ్మలమడుగు మేజర్‌న్యూస్:భవిష్యత్ తరాల కోసం భేటి బచావో భేటి పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సీడీపీఓ రాజేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మైలవరం మండలం లోని అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి బేటి బచావో బేటి పడావో కార్య క్రమంలో భాగంగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాజేశ్వరి మాట్లాడుతూ ఆడపిల్ల లేనిదే భవిష్యత్ లేదని సృష్టికి మూలం స్త్రీ అన్నారు. ప్రతి అంగన్వాడి వర్కర్ బాలల చట్టాలపై, మహిళా మరియు పిల్లల రక్షణకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లల జననాన్ని స్వాగతిస్తూ ఆడపిల్లలను గౌరవించేలా ప్రోత్స హించాలని తెలియ జేశారు. ప్రీ స్కూల్ హాజరు నమోదును యాప్ లలో చేయా లన్నారు. రక్తహీనత ఉన్న లబ్దిదారుల పూర్తి సమాచారం అంగన్ వాడి వర్కర్ దగ్గర ఉండాలన్నారు. కిషోర బాల బాలికల సమాచారం ఉండి వారికి పోషకాహారం ఇవ్వాలన్నారు. లబ్దిదారులుకు అందించే పోషకాహార సరుకులు ఫెసియల్ యాప్ ద్వారా మాత్రమే పంపిణి చేయాలన్నారు. పిల్లల అధార్ కార్డ్స్ తీసు కోవాలన్నారు. ఐరన్ సిరప్ పంపిణి లబ్దిదారులను అన్లైన లో ఎంటర్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి మహేష్, సూపర్ వైజర్లు సునీత, హేమలత, వెంకటలక్ష్మి , మరియు బిపిసి రమేష్ అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# వర్క్ షాప్ లో పాల్గొన్న బత్యాల



రాజంపేట, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు శనివారం నాడు అమరావతి లోని ఏ కన్వెన్షన్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల వ్యూహం పై అభ్యర్థులు మరియు ఇంచార్జీలకు జరిగిన వర్క్ షాప్ లో మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ సింగిరి బాలసుబ్రమణ్యం ఇంకా రాష్ట్రంలో ని అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలు, పార్లమెంట్ అధ్యక్షులు, అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యూనివర్సిటీ సైనికులు

## -పట్టుదల క్రమశిక్షణతో నే ఉన్నత శిఖరాలు

## -ఎస్ ఆర్ ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ వై సురేష్ రెడ్డి

కడప వైవియూ మేజర్‌న్యూస్: విద్యార్థి దశలో సమాజ అవసరాల కు తగ్గట్టు నైపుణ్యాలను, లోతైన జ్ఞానాన్ని , నైపుణ్యాలను ఒడిసి పడితే ఈ ప్రపంచమే మీది అవుతుందని న్యూఢిల్లీ ఎస్.ఆర్.ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టర్‌డాక్టర్ వై. సురేష్ రెడ్డి అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం 18వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం శనివారం క్యాంపస్ లోని డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ భవన ప్రాంగణంలో వై వి ఈ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ అధ్యక్షతన ప్రారంభమైంది ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరైన డాక్టర్ వై. సురేష్ రెడ్డి ప్రసంగిస్తూ నిన్నటి కంటే నేడు, నేటి కంటే రేపు మన ప్రగతి అభివృద్ధి దిశగా వెళుతుంటే మనకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయాల నుంచి కేవలం సర్టిఫికెట్ తీసుకొని సమాజం లోకి వెళితే ఎలాంటి ప్రయోజనం లభించదన్నారు. వాటితో పాటు సబ్జెక్టులో లోతైన విషయ అవగాహన, నైపుణ్యతలను తీసుకువెళ్లినపుడు అవ కాశాలు మీ ముంగిట వాలుతా యన్నారు. వైవీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ చంద్రయన్3 విజయాన్ని అందరం చూశామని సంతోషించా మని దాని వెనుకబడిన ఇస్రో చైర్మన్ ఎస్పీ సోమనాథ్ అనారోగ్య సమస్యలను అధిగమించి ముందు కెళ్లడం ఉదాహరణలతో వివరించారు. విశ్వ విద్యాలయ వ్యవస్థాపకులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షలు నెరవేరేలా విశ్వవిద్యాల యం ముందుకెళు తుం దన్నారు. వైవియూ పీజీ కళాశాల, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ , వైవియూ రిజిస్ట్రార్ నివేదికలు ప్రగతిని తెలియజేస్తున్నా యని మరింత స్ఫూర్తితో భవిష్యత్తులో ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. మరో ముఖ్యఅతిథిగా హాజరైన తిరుపతి ఎస్వీయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 20-20 మొట్టమొదట అమలులోకి తెచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ గా గుర్తు చేశారు. 18 ఏళ్లలోనే వందేళ్ల కిందట ఏర్పాటు చేసిన విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ అద్వితీయ




మైన ప్రగతిని సాధిస్తున్న వైవియు పేరెంట్ యూనివర్సిటీ ఎస్ వి యు వైస్ ఛాన్సలర్ గా తాను గర్విస్తున్నాన న్నారు. విశ్వవిద్యాల య రిజిస్ట్రార్ ఆచార్య వై పి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ పరిపాలనాపరంగా వై వి యు సాధించిన ప్రగతిని వివరించారు. విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆకాంక్షలకు ప్రతిరూపమైన విశ్వవిద్యాలయం ప్రగతిని సాధిస్తోందన్నారు. పొద్దుటూరు వై వి యు డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు కళాశాల అభివృద్ధిని నివేదించా రు.సైన్స్ డీన్ ఆచార్యకే కృష్ణారెడ్డి, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఏజీ దాము, పాలక మండలి సభ్యురాలు డాక్టర్ ప్రమోద , సుబ్బారావు మాట్లాడు తూ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్యపుత్తా పద్మ, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య రామ ప్రసాద్ రెడ్డి, విద్యాలయ పాలక పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఆ చార్య చంద్రమతి శంకర్, డాక్టర్ మాదక్క, శ్రీలత, ముబీనా బేగం, వై వి యు వివిధ విభాగాల డైరెక్టర్లు ఆచార్య రమాదేవి,,రాయలసీమ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ నాగుల అంకన్న, వై వి యూ పూర్వపు ప్రధాన ఆచార్యులు సాంబ శివారెడ్డి, మాజీ రిజిస్ట్రార్ గులాబ్ తారిక్ , టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి-డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: నేటి యువత భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలని పట్టణ కార్యదర్శి నంద్యాల. తులసీశ్వర్ యాదవ్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భమగా అధ్వర్యంలో జమ్మలమడుగు పట్టణంలో స్థానిక ఐటీఐ కాలేజీ నందు చిత్ర పటానికి పూలమాలవేసి, నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు ను బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న ఉరి తీసింది. దేశ స్వతంత్ర ఉద్యమంలో యువతను, ప్రజలను భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. బ్రిటీష్ వలస పాలన నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడారు. 23 ఏళ్ల వయస్సులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. యువ కిశోరాల త్యాగనీతి నేటి తరం విద్యా ర్థులు, యువకులు తెలుసుకోవాలి . నేడు మనం అమరుల స్ఫూర్తితో కడప ఉక్కు కర్మాగారం కోసం, విభజన హామీల కోసం, ప్రత్యేక హెూదా కోసం, అందరికీ విద్య - అందరికీ ఉపాధి కోసం పోరాటం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరి, రాఘవ, ఇసాక్,మటన్,విష్ణు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరం కలిసికట్టుగా పనిచేద్దాం నల్లేరు విశ్వనాథరెడ్డి



బద్వేలు మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పని చేద్దామని బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం బద్వేల్ నియోజకవర్గము లోని గోపవరం మండలము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై అక్కడి రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రతి ఒక్క ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరే ఉందని జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కులమతాలు భేదం లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ అందించారని తెలియజేశారు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలే పట్టుకొమ్మలని ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సైనికుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, గెలుపుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విశ్వనాథరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బద్వేలు మున్సి పాలిటీ 18 వ వార్డు ఇంచార్జ్ మాచుపల్లి రజనీకాంత్ పరామర్శిం చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి: దేవాదాయ శాఖ అధికారి సి.విశ్వనాథ్.



గాలివీడు, మేజర్ న్యూస్: మండల కేంద్రం పెద్దూరు బ్రాహ్మణ వీధి శిథిలావస్థలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అభి వృద్ధికి చర్యలు చేపడతామని దేవా దాయ శాఖ అధికారి సి. విశ్వనాథ్ పేర్కొన్నారు.శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన కమిటీ సభ్యులతో కలసి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీమల్లి కార్జున స్వామి ఆలయం, కోనేరు, గంగమ్మ ఆలయాలను పరిశీలించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆలయ పునఃనిర్మాణం నిమిత్తం ప్లాన్ ఎస్టిమేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(డిఈఈ) దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు శర్మ, వీరారెడ్డి, రెడ్డి రిషికేశ్, మణికుమార్, హరికృష్ణ, రమేష్ అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## రాజా శరత్ బాబు పేరుతో అన్నదానం చేసిన స్వచ్ఛంద సంస్థలు



రాజంపేట, మేజర్ న్యూస్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజంపేటకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు రాజా శరత్ బాబు జ్ఞాపకార్థం పట్టణానికి చెందిన పలు సేవా సంస్థల ప్రతినిధులు శనివారం పాత బస్టాండ్ లో పేదలకు ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలలో ప్రముఖ పాత్ర వహించిన రాజా శరత్ బాబు నిరంతరం పేదలకు అన్నదానం చేసేవాడని, అటువంటి రాజా శరత్ బాబుకు అశ్రునివాళులు అర్పిస్తూ ఈరోజు పేదలకు అన్నదానం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, సద్గురు సాయి బాబా దేవాలయ కమిటి, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మరియు అయ్యప్ప స్వామి దేవాలయ కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు 800 మందికి వారు స్వయంగా వడ్డించారు.

# క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ



మదనపల్లె,మేజర్‌న్యూస్ : ఈ నెల 24వ తేది జరుగబోవు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వివిధ మదనపల్లె డివిజన్ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు వివిధ మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు మరియు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం క్షయ వ్యాధి మీద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన కొరకు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని,ప్రజలలో క్షయవ్యాధి మీద ఉన్న అనుమానాలను,అపోహలను,భయాలను, పోగొట్టాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నిర్మూలన కొరకు అందిస్తున్న సేవలను వైద్యసేవలను ప్రజలకు నిరంతరం తెలియపరచాలని, అంతమొందిచాలన్నారు.రెండువారాలకు మించి దగ్గు,ఆకలి మందగించడము,బరువు తగ్గడం, గళ్ళలో రక్తం పడడం వంటి లక్షణాలు కలవారికి వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో క్షయ కొరకు నిర్ధారణ పరీక్షలు చేపించి క్షయ ఉన్నట్లు నిర్ధారణ అయితే ఉచితముగా ఆరు నెలలు మందులు క్రమం తప్పకుండా డాట్స్ పద్ధతిలో మందులు మింగించాలన్నారు.ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవము సందర్భంగా వారిచే టిబి ప్రతిజ్ఞ చేయించారు.అలాగే క్షయ నివారణ దినోత్సవం సందర్భముగా 2023వ సంవత్సరం గణాంకాల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సి.ఎచ్.ఓలకు,ఆరోగ్య కార్యకర్తలకు,ఆశా కార్యకర్తలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం టిబి యూనిట్ మదనపల్లి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సూపర్ వైజర్లు,మిడ్ లెవెల్ హెల్త్ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు టిబి విభాగం మదనపల్లి సిబ్బంది దయాలన్,ప్రభాకర్, శాంతి, సుశీల, వనజ కుమారి, తరుణ్, సునీత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు:సీఐ ఏపీ మస్తాన్

మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరులోని సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన విషయం మీ అందరికీ తెలిసిందే నని. నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా ఉంటుంది. రాజకీయ పార్టీలు, సామాజిక మాధ్యమాల అడ్మిన్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరైనా ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు రెచ్చ గొట్టేలా విమర్శలు చేయడం దీనికి ప్రతి విమర్శలు చేయకూడదు. రెచ్చ గొట్టేలా, శాంతిభహోద్రతలకు విఘాతం కలిగించేలా సామాజికి మాధ్యమాల్లో పోస్టు చేసినా వారిపై చర్యలు తీసుకోబడను. గ్రూపుల ఎవరు పోస్టు చేసినా పోస్టు చేసిన వారితోపాటు గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని మైదుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏపీ మస్తాన్ ప్రజానీకానికి తెలుపడం జరిగింది.

## ముస్లింల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ-జనసేన గెలుపుతోనే సాధ్యం - తనూజా రెడ్డి



పీలేరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాపీలేరు ముస్లింల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అందించిన సంక్షేమ పథకాలు రద్దు చేసి ముస్లింలకు మోసం చేసిన వైసిపి పార్టీకి వచ్చే ఎన్నికల్లో ముస్లింలు ఐక్యంగా తగిన గుణపాఠం చెప్పాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజక వర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి అన్నారు. కిషోర్‌కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా తనూజా రెడ్డి పీలేరు పట్టణంలోని జండా మాను దర్గా దగ్గర ముస్లిం మత పెద్దలు దువాహ్ చేశారు. గాంధీ నగర్, బ్రాహ్మణ వీధి, పాతకోట వీధి, కొత్తకోట వీధి పలు వీధుల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ప్రవేశపెట్టనున్న పథకాలను ఇంటింటా తిరిగి వివరించారు. ఆమె మాట్లాడుతూ ముస్లింల కోసం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అడబిడ్డలకు దుల్హన్ పథకం,యువత స్వయం ఉపాధి కోసం దుకాన్ మకాన్, రంజాన్ తోఫా, హజ్ యాత్రకు ప్రత్యేక భవనాలు, ఇమామ్ మౌజన్ల కు జీతాలు, స్మశానవాటికల కాంపాండ్ నిర్మాణాలు, దర్గాల మరమ్మతులు, 648వక్స్ సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద50కోట్లకు పైగా నిధులు ఇవ్వడం జరిగిందని, వైకాపా ప్రభుత్వం వచ్చిన ఐదేళ్లల్లో అన్ని అర్ధాంతరంగా ఆగి పోయాయని, తెలుగు దేశం,జనసేన అధికారంలోకి రాగానే వాటన్నిటినీ పునరుద్ధరించి, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి డ్వాక్రా సంఘాల తరహాలో వడ్డీలేని రుణాలు అందించి ముస్లిం మైనారిటీలకు మరిన్ని సంక్షేమపథకాలతో అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ముస్లిం మైనారిటీల హక్కు సాధనకె ప్రతి ఒక్కరు కిషోర్‌కుమార్ రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన మల్లీశ్వరి



పులివెందుల, మేజర్ న్యూస్‌బీ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ గా శనివారం డాక్టర్ మల్లేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు గా తిరుపతి రుయా ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తుండగా అడిషనల్ డి ఎం ఈ గా పదోన్నతి మీద పులివెందుల సర్వజన ఆసుపత్రికి మెడికల్ సూపరింటెండెంట్ గా పదోన్నతి పొంది బదిలీ పై వచ్చారు. వైద్య బృందం స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇక్కడి సిబ్బందితో కలిసి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## అష్టోత్తర శతవార శ్రీ సూక్త హోమాలు

వల్లూరు మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 28వ బ్రహ్మోత్సవాలలో భాగంగా 3వ రోజు ఘనంగా శనివారం ఉదయం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ఆలయ ధర్మకర్త పుత్తా నరసింహారెడ్డి, సతీమణి సరళమ్మ ఆధ్వర్యంలో చత్తు స్థానార్చన, అయుత నారాయణ అష్టోక్షరి హోమం, నృసింహ మూలమంత్ర జపము, హోమము, నృసింహ గాయత్రి నృసింహానుష్టుభ్ మంత్రహోమము, నృసింహ మంత్రరాజపదస్తోత్ర హోమము, పూర్ణాహుతి, శాత్తుమోర హోమాలు వేద పండితుల చేత నిర్వహించారు, అలాగే సాయంత్రం లక్ష్మి సహస్ర నామ కుంకుమార్చన, చెతు స్థానార్చా, అష్టోత్తర శతవార శ్రీ సూక్త హోమము, తత్వ హోమము, పూర్ణాహుతి, శాత్తుమోర హోమములు నిర్వహించారు, అనంతరం రాత్రి 9 గంటలకు రంగస్థల పద్యముల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమలాపురం టిడిపి యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వారి సతీమణి, పుత్తా రామచంద్రారెడ్డి, వారి సతీమణి వెంకటసుబ్బమ్మ, గ్రామాల్లోని ప్రజలు భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## తాటాకు చెప్పుళ్లకు బెదిరేది లేదు

### చట్ట ప్రకారం కోర్టులోనే తెల్చుకుంటా మోదుగుల పెంచలయ్య



రాజంపేట మేజర్‌న్యూస్ : ఇటీవల ఒంటరి మహిళ షర్మిల టీడీపీ సీనియర్ నాయకులు, శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మోదుగుల పెంచలయ్య పై ఒంటరిగా ఉన్న తనపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని బనాయించిన కేసుపై మోదుగుల పెంచలయ్య స్పందించారు. శనివారం బోయినపల్లి లోని ఐటిఐ కళాశాలలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గత కొంతకాలంగా పట్టణంలోని జాతీయ రహదారి వద్ద గల సర్వే నెంబర్ 255/2 లో గల భూవివాదంలో భాగంగా షర్మిల అనే మహిళ ద్వారా తనను బెదిరింపులకు గురిచేసేందుకు కుట్ర పన్నారని తెలిపారు. తనకు భవన నిర్మాణం మేస్త్రి గా పరిచయమైన షర్మిల బేల్దారి, కూలీలు వచ్చారని, వారితో కూలీల విషయమై మాట్లాడేందుకు రావాలని ఇంటికి పిలిపించుకుని గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా గదిలోకి తోసి గడియ పెట్టించి ఆమెపై బలత్కారం చేయబోయినట్లు అక్రమ కేసు బనాయించారని అన్నారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలోని ఎదుగుదలను, విద్యావేత్తగా తనకున్న ప్రతిష్టను దిగజార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి తాటాకు చప్పుళ్ళకు తాను భయపడనని, ఏదైనా చట్ట ప్రకారం కోర్టులోనే తేల్చుకుంటానని తెలియజేశారు. తన వివరణ తీసుకోకుండా సామాజిక మాధ్యమాలలో వచ్చిన అర్థరహిత సమాచారంతో ప్రచురించిన పాత్రికేయులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

## పాలగిరి ఖాజా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పట్టణం లో వసంతపేట శనివారం ఉదయం 26 వార్డు ఇంచార్జ్ పాలగిరి ఖాజా ఆధ్వర్యంలో లో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారం 26 వ వార్డు నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి, రాచమల్లు రమాదేవికి ఘన స్వాగతం పలికిన ఇన్‌చార్జి పాలగిరిఖాజా, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు. అపూర్వ ఆదరణ చూపించిన 26 వ వార్డు ప్రజలు, స్థానిక నేతలు. ప్రతి గడపలో అందిన జగనన్న సంక్షేమ పథకాలు. రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మూడవ సారి తనను ఎమ్మెల్యేగా ,ఎంపీగా అవినాష్ రెడ్డి కి ,సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని అభ్యర్థించారు.

## రాత్రి వేళల్లో బ్లూకోట్స్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయండి

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ సుందరీకరణ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు ఖర్చు చేసి పట్టణంలో నిర్మించిన సెంట్రల్ బోలెవార్డ్ లో ఏర్పాటు చేసిన 9 బొల్లార్డ్ లైట్స్ ను శుక్రవారం రాత్రి అపరిచిత వ్యక్తి ధ్వంసం చేసి అక్కడ ఏర్పాటు చేసిన పూల మొక్కలను పెకలించి వేశాడు. ఈ సంఘటన పై పోలీసులకు సమాచారం అందించి శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సీఐ శంకర్ రెడ్డి, టీపిఓ, ఎంఈఈ, శానిటరీ ఇన్స్పెక్టర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అపరిచిత వ్యక్తిని గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా రాత్రి వేళల్లో కూడా బ్లూకోట్స్ పోలీసుల తో ప్రత్యేక నిఘా ఉంచాలని సీఐ ని కమిషనర్ కోరారు. అలాగే బోలెవార్డ్ రోడ్ వెంబడి సీసీ కెమెరాలు అమర్చ డానికి తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి షాపు యజమాని తమ షాపు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ పోలీసు వారు కూడా ఈ విషయం షాపు యజమానులకు తెలియపరచాలని కోరారు. షాపుల ముందు ఏర్పాటుచేసిన లైట్స్ బెంచీలను పూల మొక్కలను ఎవరు పాడు చేయకుండా షాపు వారే బాధ్యత తీసుకోవాలని అన్నారు. షాపు యజమానులు ఎక్కడబడితే అక్కడ చెత్త ను వేయడం ఉమ్మి వేయడం చేయరాదని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఫుట్ పాత్ ను ఆక్రమించిన వాహనాలను ఫుట్ పాత్ పై నిలిపిన కఠిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఇకపై ఎవరైనా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే వెంటనే మున్సిపల్ అధికారులకు కానీ, పోలీసు అధికారులకు తెలిపాలన్నారు.

## జగన్మోహన్ రెడ్డి అసమర్థత పాలనతో వెనుకపడిన ఏపీ అభివృద్ధి

### మండిపడ్డ టిడిపి నాయకులు ఆర్.జే.వెంకటేష్



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఏపీని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడానికి నాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకొని పనిచేస్తే నేడు జగడమోహన్ రెడ్డి అందుకు భిన్నంగా పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాజంపేట అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఏపీ రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దే ప్రయత్నం గతంలో టిడిపి ప్రభుత్వం చేస్తే, ఇప్పుడున్న వైసిపి ప్రభుత్వం మాత్రం మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి ఏ ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేని జగన్ యొక్క అసమర్థ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. తెలుగు ప్రజల కళ అయినటువంటి పోలవరం ప్రాజెక్టుని సైతం నిర్మించలేక,ప్రతి అసెంబ్లీ సమావేశాలు బూటకపు మాటలు చెప్పి ఐదు సంవత్సరాలు పబ్బం గడిపారన్నారు.ప్రపంచంలోనే అరుదైన సంపద అయిన ఎర్రచందనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం,వైసిపి నాయకులకు కార్యకర్తలకు అండగా నిలబడి ఎర్రచందన అక్రమ రవాణాకు సహకరించడం వల్ల నేడు ఆ అరుదైన సంపద కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా విశాఖపట్నంలో 50వేల కోట్ల విలువచేసి 25 వేల కిలోల గంజాయిని టాస్కోర్స్ పట్టుకుంటే, అక్కడున్న పోలీస్ అధికారైన సిపినే అడ్డుకొని నిజానిజాలు దాచే ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కూడా పోలీసులు వైసీపీ నాయకులు అండగా నిలబడడం దేనికి సంకేతమని పోలీసు వ్యవస్థపై కొంత అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి వ్యాపారవేత్తగా విజయసాయి రెడ్డి ఎదిగారని కొంతమందిని బినామీలుగా పెట్టుకుని రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయిని అమ్మి రాష్ట్రంలో ఉన్నటువంటి యువతని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ చేసే తప్పులను అన్నింటిని టిడిపి,అధినేత చంద్రబాబుపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని,వీటిని ప్రజలు నమ్మరని మరోసారి వైసీపీ అసత్య ప్రచారం బయట పడుతోందన్నారు.రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పరిస్థితులను ప్రజలందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని కాపాడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ బాషా,నవీన్ చౌదరి, వంటికొండ రెడ్డప్ప, రాజన్న, ప్రతాప్, రామచంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ వర్క్ షాప్ లో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు



రాజంపేట, మేజర్‌న్యూస్: రెండురోజుల పాటు విజయవాడలో జరుగుతున్న టీడీపీ వర్క్‌షాప్‌కు అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తంబళ్లపల్లి అసెంబ్లీ అభ్యర్థి జయచంద్రారెడ్డి, రాయచోటి నుండి సుగావాసి బాలసుబ్రమణ్యంతో పాటు అన్నమయ్య నుండి టిడిపి ముఖ్య నాయకులు హాజరయ్యారు. శని,ఆదివారాల్లో విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అభ్యర్థులకు దిశ-దశ చేస్తున్నట్లు తెలిపారు. 50రోజులపాటు నిర్వహించాల్సిన ఎన్నికల ప్రణాళిక, ఎన్నికల కమిషన్ జారీచేసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన, ప్రజాగళం, పోల్ మేనేజ్మెంట్, ఎన్నికల ఖర్చు, అభ్యర్థులకు పలు అంశాలపై అవగాహన, ప్రచారం, నామినేషన్ల, ఉమ్మడిపార్టీల నేతలతో సమన్వయం తదితర అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వివరించినట్లు తెలిసింది. మూడుపార్టీల నాయకులు కలిసి మెలిసి ఉంటూ పార్టీ గెలుపుకు పనిచేసే విధానాన్ని వివరించారు.మొదటి రోజు శనివారం జరిగిన వర్క్ షాప్ ద్వారా అన్ని అంశాలపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, టీడీపి నేతలు పూర్తి అవగాహన కల్పించినట్లు విశ్వసనీయ వర్గ సమాచారం.

## జగనన్న ను మళ్లీ గెలిపిస్తేనే అభివృద్ధి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మనం ముఖ్య మంత్రిని చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు శనివారం ఆయన స్థానిక కార్పొరేటర్లు, మండల నాయకులతో కలిసి మండల పరిధిలోని 16,17 వార్డుల్లో ఇంటింటా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పక్ష పార్టీలకు సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఎన్నికల్లో ఎదుర్కొనే దుమ్ము లేక అందరూ ఏక మవుతున్నారని అయితే ప్రజలు జగన్ వెంట ఉన్నారని చెప్పారు కనుక మళ్లీ జగన్ను సిఎం ను చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ చంద్ర హాస రెడ్డి, నాగిరెడ్డి ప్రసాద్ రెడ్డి,చల్లా శివరామిరెడ్డి 16 వార్డు కార్పొరేటర్ లక్ష్మీ దేవి,మండల కన్వీనర్లు, గృహసారదులు కోఆప్షన్ సభ్యులు బూతు కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చెరువులోదూకి భవన కార్మికుడు ఆత్మహత్య..

### మృతుడు బసినికొండ భవన కార్మికుడు కొండయ్య..

### వారం క్రితం ఇంటి నుండి వెళ్లిపోయి చెరువు నీటిలో శవమై తేలిన భవన కార్మికుడు..

### ఆర్థిక ఇబ్బందులే కారణం అంటున్న పోలీసులు...

మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్:చెరువులోకి దూకి భవన కార్మికుడు ఆత్మ హత్య చేసుకుని మృతిచెందిన విషాదకర సంఘటన మదనపల్లి మండలంలో శనివారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. తీవ్ర కళకళ మరిపిన ఘటనకు సంబంధించి తాలూకా సి ఐ ఎన్ శేఖర్ మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. పుంగనూరు రోడ్డులోని బసినికొండ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ వద్ద కాపురం ఉంటున్న నరసింహులు కొడుకు కొండయ్య (37) భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ వచ్చే కూలి డబ్బులతో భార్య అమరావతి తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు కారణంగా కొండయ్య వారం క్రితం ఇంటి నుంచి వెళ్లి అదృశ్య మయ్యాడు. కుటుంబీకులు కొండయ్య కోసం పలుచోట్ల గాలించిన ఆచూకీ లభించలేదు. ఎక్కడికో వెళ్ళాడు వస్తాడనికుని ఇంటి పక్కనే ఉంటున్న భార్యకు శనివారం సాయంత్రం స్థానిక పొంతల చెరువులో భర్త కొండయ్య శవమై తేది ఉన్నాడని తెలియడంతో షాక్కు గురైంది. వెంటనే పొంతలచెరువు వద్దకు చేరుకొని భర్త మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించడం. చూపరుల హృదయాలను కలిసి వేసింది. ఇక మాకు దిక్కవరం అంటూ గుండెలు భాదుకోవడం పలువురిని కంటతడి పెట్టించింది. తాలూకా సిఐఎం శేఖర్ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా అనంతరం పోస్ట్మార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వాసు పత్రిలోని మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఘనంగా భగత్ సింగ్ 93 వ వర్ధంతి...

### - కాగడాలతో ప్రదర్శన...



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: భారతదేశ స్వాతంత్ర సమరయోధులు, అమరజీవి భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏఐటియుసి, బి. కొత్తకోట మండల సమితిలో ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక జ్యోతి బస్టాండులో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి కాగడాలతో ప్రదర్శన చేసి ఘన నివాళులర్పించారు. భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లకు జోహార్లు అంటూ అమరవీరుల ఆశయాలు సాధిస్తామంటూ విప్లవం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్య క్రమంలో సీపీఐ తంబళ్లపల్లె నియోజకవర్గ కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జి.రఘునాథ్, సీపీఐ పట్టణ కార్యదర్శి అష్రఫ్ అలీ, తంబయ్యశెట్టి, బాలకృష్ణ, నారాయణ స్వామి, గంగులప్ప, మంజునాథ్, హబీబ్, రామచంద్ర, దుమ్ము.బాబు, రెడ్డప్ప, షఫీ, గంగాధర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## సిద్ధం సభకు భారీఎత్తున తరలిరావాలి:రాచమల్లు

మంది వరకు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను సమీకరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల సమయంలో రానున్న 45 రోజులు తమకు ఎంతో కీలకమైనవని పార్టీలో నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ చేసే కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కానీ, ఆ పార్టీ అభ్యర్థికి కానీ ఎలాంటి బలము లేదన్నారు. తెలుగుదేశం పార్టీకే ఆ పార్టీ అభ్యర్థి పై నమ్మకం లేదన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను, ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిని ఓటు అభ్యర్థించాలన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు,చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, పట్టణ వైకాపా అధ్యక్షురాలు మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద,మండల సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం పార్కు అభివృద్ధికి చర్యలు



రైల్వే కోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు పట్టణంలోని ఎర్రచందనం పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని సీసీ ఎఫ్ నాగేశ్వరరావు అన్నారు. శనివారం జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, కోడూరు రేంజ్ ఎఫ్ఆర్ఓ రఘునాధ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఎర్రచందనం పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం పార్కును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని అందులో భాగంగా మైసూరివారి పల్లె పంచాయతీ పరిధిలో గల శాంతి నగర్ ప్రధాన రహదారి వద్ద నుంచి ఎర్రచందనం పార్కు వెళ్లేందుకు గతంలో మార్గం ఉండేదని ఆ మార్గాన్ని తిరిగి పునః ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కానీ ఆ ప్రాంత ప్రజలు అడ్డుకుంటున్నారని అన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. అటవీ ప్రాంతంలో సిబ్బంది నిరంతరం కూంబింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు

## ఆడపిల్లలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి

### బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో బాలల సంక్షేమ అధికారిని విజయకుమారి




ఖాజీపేట మేజర్ న్యూస్: జిల్లా స్త్రీ సంక్షేమ శాఖ సాధికారిక అధికారిని ఆదేశాల మేరకు ఖాజీపేట మండలంలోని ఖాజీపేట వన్ సెంటర్ నందు బేటి బచావో బేటి పడావొ కార్యక్రమం పై బాలల సంక్షేమ అధికారిని వై విజయ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు ఆడపిల్లల విషయంలో పలు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారిని శ్రీదేవి బాల్య వివాహాల గురించి, బాల్య వివాహాల వలన కలిగే ప్రమాదాల గురించి, బాలికల విద్యా ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జహారాభి, భారతి, శ్రీదేవి, రమాదేవి పిల్లల హక్కులు మరియు ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని వారి యొక్క అభిప్రాయాలను తెలియజేశారు

మొదటిపేజీ తరువాయి

## ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలి

గ్రామస్థాయిలో రాజకీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు పెక్సీలు కటౌట్స్ పర్మిషన్ లేకుండా ఉండకూడ దన్నారు. అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు ఆర్పీలు, వాలంటీర్లు రాజకీయ పార్టీ నాయకుల వెంట ర్యాలీలలో, ప్రచార కార్యక్రమాలలో పాల్గొన కుండా చూడాలని, ఎవ్వరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్లు త్వరితగతిన పరిష్కరించా లన్నారు. పత్రికలలో వచ్చే అద్వర్స్ న్యూస్ పై సంబంధిత అధికారులు వెంటనే స్పందించా లన్నారు. ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎన్నికలకు సంబంధించి ఎక్కడి నుంచి అయినా ఫిర్యాదు చేయవచ్చు నన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు క్యాంపెయిన్, ర్యాలీకి సంబంధించి, వెహికల్, లౌడ్ స్పీకర్, స్కూల్ గ్రౌండ్, ఫ్లాగ్స్, బైక్ ర్యాలీకి సంబంధించి అనుమతి కోసం సువిధ యాప్ లో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎన్నికల ఫిర్యాదులు మరియు ఇతర వివరాల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 7090) కు ఫోన్ చేయాలన్నారు. జిల్లాల పని చేస్తున్న ఎన్నికల నిర్వహణ అధికారులు ఈ ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకొని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్ వో లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## యువత భవితను చిదిపేస్తున్న డ్రగ్ మాఫియా

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో దేశంలోనే మన రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్ స్థానం ఉన్న ఆంధ్రప్రదేశ్ని, నేడు వైసీపీ ప్రభుత్వం గంజాయి,డ్రగ్స్ రవాణా లో నెంబర్ 1 స్థానానికి చేర్చాడని,అలాగే విశాఖను రాష్ట్ర క్యాపిటల్ గా మారు స్తానని చెప్పి, నేడు డ్రగ్స్ క్యాపిటల్ గా ఈ జగన్ రెడ్డి మార్చారని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నందు నిర్వహించిన విలేకరుల సమా వేశంలో తెదేపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టు బడినా దాని మూలాలు ఏపీలోనే దొరుకుతున్నాయని, దానికి కారణం కూడా ఈ వైసిపి ప్రభుత్వమేనన్నారు.కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్లు ప్రజల ప్రాణాలు నాశనం చేశారని వైసీపీ ప్రభుత్వ దోపిడీని యువత ప్రశ్నించ కుండా, నిలదీయ కుండా ఉండడం కోసం మత్తులో దించి గేమింగ్ క్యాసి నోతో జాతిని నిర్వీర్యం చేస్తున్నాడని తల్లిదండ్రులకు కడుపుకోత మిగులు స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో 21 వేల కోట్ల హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు ఏకంగా డ్రై ఈసెట్ తో కలిపి 50 వేల కోట్లు విలువైన 25 వేల కిలోల మార్ఫిన్, హెరాయిన్, యాంఫ టేమిస్, మెస్కిలన్,వంటి భయంకర డ్రగ్స్ ఉన్నాయని సిబిఐ తన నివేదికలో పేర్కొనిం దన్నారు. డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్ళిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతిఘటించారని సిబిఐ అధికారులు కూడా తమ ఎఫ్ఐఆర్ నందు పొందుపరిచారని,తాడేపల్లి ప్రమేయం లేకుండా సిపిఐ అధి కారులను స్థానిక పోలీసులు అడ్డుకోగలరా? అంతేకాకుండా 16వ తేదీన కంటైనర్ వస్తే 20వ తేదీ వరకు సిపిఐ అధికారులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు నిలువరించారని తెలియ జేశారు. డ్రగ్స్ కుంభకోణంపై తాడేపల్లి హస్తం ఉందని, డ్రగ్స్ మాఫియా కుంభకోణంపై వైసీపీ నేతలు ఎందుకు తీవ్రంగా స్పందిస్తున్నారో సమా ధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.జగన్మోహన్ రెడ్డికి సంబంధం లేకుండా ఎవరైనా ఇంత స్థాయిలో డ్రగ్స్ వ్యాపారం చేస్తే అవకాశం ఉందా అని,జగన్ రెడ్డి యువతను డ్రగ్స్ మత్తులో ముంచి రాష్ట్రాన్ని లూటీ చేసే ప్రయత్నం చేస్తున్నాడని జగన్ మోహన్ రాజు విమర్శించారు.

## ఇసుక క్వారీలు నిలుపుదల

సిద్ధవటం, మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌసిల్ ఆదేశాల ప్రకారము సిద్ధవటం మండలం పరిధిలోనీ జంగాలపల్లె, వంతాటిపల్లి ఇసుక క్వారీలు నిలుపుదల చేశారు.ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతులు లేవని సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న తెలియజేశారు. ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠినమైన చర్యలు తప్పవని తెలియజేశారు.

## నేడు గంగమ్మ తల్లి పొంగు పాళ్ళు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయితీ ఏ.చెన్నమాంబపురం అగ్రహారంలో నేడు గంగమ్మ తల్లి పొంగుపాళ్ళు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఆదివారం శ్రీ గంగాలమ్మ వార్షికోత్సవం సందర్భంగా సత్యమ్మ గంగాలమ్మకు అభిషేకములు, గణపతి పూజ, హెూమములు, పొంగుపాళ్ల గ్రామ భక్తులచే నిర్వహించబడుననీ,ఈ కార్యక్రమమునకు విచేయుచున్న భక్తాదులు అందరికి అమ్మవార్ల కృప, కటాక్షము కలగాలని గ్రామ ప్రజలు కోరారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై అమ్మవారి కృప పొందాలని వారు కోరారు.

## ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా మా పూర్తి మద్దతు



పుల్లంపేట, మేజర్‌న్యూస్ : ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా మా పూర్తి మద్దతు ఉంటుందని టిడిపి బీసీ నాయకులు దొంతు శివయ్య తెలియజేశారు. శనివారం ముక్కవారి పల్లిలో రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి నివాసం వద్ద ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డినీ కలిసి పలు విషయాల పై మాట్లాడారు. ఈ సందర్భంగా దొంతు శివయ్య మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా మా బీసీల మద్దతు ఉంటుందని, రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఉన్నాయని,అందుకే ప్రతి నాయకుడు కార్యకర్త కష్ట పడి పనిచేస్తే విజయం తథ్యమని, రాబోయేధి టీడీపీ ప్రభుత్వమే అని, ముక్కా రూపానందరెడ్డి సారథ్యంలో ఈ సారి గెలుపు గ్యారంటీ అని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలి : సి.ఐ. చిరంజీవి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ చిరంజీవి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున, అందులో భాగంగా పోరుమామిళ్ల లోని ఇళ్లకు రాజకీయ జెండాలు కానీ, ఫ్లెక్సీలు గాని, స్టిక్కర్లు గాని ఉండరాదు. అలాగే ఎక్కడబడితే అక్కడ నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులు ఉండరాదన్నారు. బాణసంచా కాల్చుట, ఆర్కెస్ట్రాలు వంటివి నిర్వహించరాదన్నారు. ప్రయాణం చేసేటప్పుడు ఒక మనిషి రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను కలిగి ఉండరాదని, అలాగే వెండి బంగారం ఒక మనిషి 250 గ్రాముల కంటే మించి ఉండరాదు అన్నారు వివాహది కార్యక్రమాలలో ఎక్కువ మొత్తంలో బంగారము కొనుగోలు చేసిన ఎడల తగిన రసీదులను కలిగిఉండాలన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కడప ఇండిపెండెంట్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగర శివారు ప్రాంతం వైఎస్ఆర్ కాలనీలో ఉన్న సియోన్ ప్రార్ధనా మందిరంలో 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కె ఫిలిప్, ప్రధాన కార్యదర్శి దాసరి సుధాకర్‌లు మాట్లాడుతూ ఆధ్యాత్మిక ఉపవాస ప్రార్ధనలు చేయడం వల్ల దేవునికి ప్రీతి పాత్రులవుతారన్నారు. ఈ ఉపవాసమాసంలో ప్రతి ఒక్కరూ పొరుగు వానికి సహాయం చేయాలని సూచించారు. దాన ధర్మాలు చేయడం అలవర్చుకోవాలని చెప్పారు. ఆకలి గొన్న వారికి ఆకలి తీర్చడం పేదలకు బట్టలు ఇవ్వడం పుణ్యకార్యమన్నారు. దానం చేయడం ద్వారా ప్రభువైన యేసుక్రీస్తు కృపకు పాత్రులవు తారని చెప్పారు. ముందస్తు ఈస్టర్ పండుగను పురస్కరించుకుని తాము 50 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి సి రవికుమార్, మహిళలు సుజాత, స్వర్ణక్క, దానమ్మ, అన్నమ్మ, ప్రమీల, నయోమి, కృపావతి తదితరులు పాల్గొన్నారు.

## సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సుబ్బారెడ్డికి సన్మానం



కడప అర్బన్ మేజర్‌న్యూస్: కడప నగర్ అధ్యక్షులుగా వెంకట సుబ్బారెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ నగర్ అధ్యక్షులుగా ఎన్ విజయ్ కిషోర్, నగర్ మహిళ అధ్యక్షురాలుగా టీపి వెంకటసుబ్బమ్మలు నూతనంగా ఎన్నికైన సందర్భంగా డిప్యుటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా కార్యాలయంలో 15 సూత్రాల కమిటీ సభ్యులు సిహెచ్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బేడా బుడగ జంగం జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి, నాయకులు అంబులెన్స్ నాగరాజు, సాయిబాబా, సిహెచ్ వినోద్ కుమార్, కె.బాబు, పసుపులేటి మనోజ్ కుమార్, పాస్టర్లు వినోద్ జాన్, బాబురావు, రాముడు, వెంకటేష్. డి. మదర్ రమణ య్యా, ఆంజినేయులు, రాయుడు, సల్లప్ప, శేఖర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు

## పుట్టగొడుగుల పెంపకం పై శిక్షణ



చింతకొమ్మదిన్నె. మేజర్‌న్యూస్: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు నందు పుట్టగొడుగుల పెంపకం పై రెండవ రోజు కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డా. వి. శిల్పకళ పాల పుట్టగొడుగుల ముత్యపు చిప్ప పుట్టగొడుగుల పెంపకం పై శిక్షణ ఇచ్చారు, పుట్టగొడుగులు మంచి ఆహారమని భవిష్యత్తులో అందరూ పోష్టి కాహారంపై మొగ్గు చూపుతారని, యువత ఇలాంటి ఉపాధి కల్పించే శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తెలియజేశారు. ఈ కేంద్రం నుండి చాలా మంది శిక్షణ పొంది పుట్టగొడుగుల పెంపకం ఒక కుటీర పరిశ్రమగా పెట్టి మంచి లాభాలు గడిస్తున్నారని, అలాగే రైతులు చాలా మంది ముందుకు రావాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం లో మొదటి రోజు తరగతి గది లో శిక్షణ ఇచ్చి రెండవ రోజు ప్రాక్టికల్స్ చేయించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 32 మంది మహిళలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ను యువత ఆదర్శంగాతీసుకోవాలి : డివైఎఫ్ఐ



బద్వేలు మేజర్‌న్యూస్: నేటి యువత భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మస్తాన్, షరీఫ్ గంగన్నపల్లి నాగార్జున అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భమగా డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లును బ్రిటిష్ ప్రభుత్వం 1931 మార్చి 23న ఉరి తీసింది. దేశ స్వతంత్ర ఉద్యమంలో యువతను, ప్రజలను భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు బ్రిటీష్ వలస పాలన నుంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడారు 23 ఏళ్ల వయస్సులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. యువకిశోరాల త్యాగ నీతి నేటితరం విద్యార్దులు, యువకులు తెలుసుకోవాలి నేడు మనం అమరుల స్ఫూర్తితో కడప ఉక్కు కర్మాగారం కోసం,విభజన హామీల కోసం, ప్రత్యేక హెూదా కోసం, అందరికీ విద్య అందరికీ ఉపాధి కోసం పోరాటం చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ నాయకులు ఆంజనేయులు రమణ ఇంద్ర నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దేశభక్తుల వర్ధంతి

### దేశ భక్తులను యువత ఆదర్శంగా తీసుకోవాలి
### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: దేహం కంటే దేశం మిన్న అని భావించి, భారత మాత కోసం అమరవీరులైన దేశ భక్తుల వర్ధంతిని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఘనంగా నిర్వహించారు. శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అమర వీరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమర్ హై అంటూ నినాదాలు చేశారు. విదేశీయుల దాస్యశృంఖలాల నుంచి భారతమాత విముక్తి కోసం 1931 మార్చి 23న లాహెూర్ సెంట్రల్ జైలులో ఉరి కొయ్యల ఉగ్గుపాలు త్రాగి అమరవీరులయ్యారని తులసిరెడ్డి అన్నారు. వీరి జీవిత చరిత్ర యువతకు ఆదర్శం కావాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, సుబ్బరాయుడు, వెంకటేష్, మహమ్మద్ బాషా, రాజు, బాబు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తులసిరెడ్డిని కలిసిన సునిత రెడ్డి దంపతులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కూతురు డాక్టర్ నర్రెడ్డి సునితరెడ్డి, భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డిని కలిశారు. శనివారం తులసిరెడ్డి నివాస గృహానికి చేరుకుని వివిధ అంశాలపై చర్చించారు. కడప నుంచి పులివెందులకు వెళ్లే క్రమంలో వేంపల్లెలోని తులసిరెడ్డిని సాదరాభిమానంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత దృవకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుంచి సంప్రోక్షణ

### శ్రీ యోగి రామానందస్వామి చరణ సేవాట్రస్టు నిర్వాహకులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: గండి క్షేత్రంలోని పాపాగ్నినది పడమర దిక్కున వెలసిన శివాలయంలో ఈనెల 28 నుంచి సంప్రోక్షణ కార్యక్రమాలను ఏర్పాట్లు చేసినట్లు శ్రీ యోగి రామానంద స్వామి చరణ సేవా ట్రస్టు నిర్వాహకులు సదాశివశర్మ, దండపాణిలు తెలిపారు. శనివారం శివాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ట్రస్టు సభ్యులు శ్రీహరి స్వామి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ గురువారం ఉదయం 7.30 గంటలకు సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, రక్షాబంధనం, కళశ స్థాపన తదితర పూజాది కార్యక్రమాలతో ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం 1 గంటకు మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగం, సాయంత్రం 6 గంటలకు అవాహిత కలస పునరాధన, శివ సహస్రనామ, ధూపదీప నైవేద్యం, మంగళహారతి తదితర పూజాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే 29న అమ్మవారి ఖడ్గమాల, చండి సప్తశతి పారాయణం, లలిత సహస్రనామ కుంకుమార్చనలు, 30 వతేదీన అగ్నిప్రతిష్ట, మహాగణపతి హెూమం, చండి హెూమం, మహాపూర్ణాహుతి సంప్రోక్షణ, ధూపదీప నైవేద్యం, ఆశీర్వచనం ఉంటాయన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వినియోగ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజుల పాటు జరిగే సంప్రోక్షణ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానంద యతీంద్రుల స్వామి ఆశీస్సులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్టు కార్యదర్శి కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి కావలి హరినాథ్, సభ్యులు కావలి క్రిష్ణతేజ, సత్యనారాయణ, అపరాజిత, శ్రావణ్, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం పేద మరియు వెనుకబడిన వర్గాల కు చెందిన పిల్లలకు వారు కోరుకున్న దగ్గర లోని ప్రైవేట్ పాఠశాలలలో ఉచితముగా సీటు కేటయించ వలసి ఉంటుంది అని పవి ఎన్‌జీఓ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ తెలియ జేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 12.1. జి.ఓ ప్రకారం రాష్ట్ర విద్యాశాఖ పోర్టల్ లో ఆధార్ కార్డు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి, ప్రభుత్వం కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా ఈ సీట్లను కేటాయిస్తుంది అని ఆయన తెలియజేశారు. ఒకటవ తరగతి లో అడ్మిషన్ పొందే 5 – 6 సంవత్సరాల పిల్లలకు ఈ అవకాశం అందుబాటులో ఉంది ఆయన తెలియజేశారు. ఈ అంశము పైన ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఇండస్ ఆక్షన్ అనే స్వచ్ఛంధ సంస్థ గత పది సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని, ఆ సంస్థ ఈ సంవత్సరం వారి కార్యక్రమాలకు కడప జిల్లా వ్యాప్తంగా పవి ఎన్‌జీఓ సంస్థ యొక్క సహకారాన్ని కోరింది అని ఆయన తెలియ జేశారు. గత పది రోజులుగా పవి ఎన్‌జీఓ సభ్యులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ ప్రత్యేకమైన అవకాశాన్ని గురించి సోషల్ మీడియా ద్వారా, గృహ సందర్శనల ద్వారా, ఫంప్లెట్లు పంచడం ద్వారా అవగాహన ను కలిగిస్తున్నారు అని ఆయన తెలియ జేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అనుకునే వారు ఎవరైనా 040-45208001 అనే నెంబర్ కు మిస్సిడ్ కాల్ ఇవ్వడం ద్వారా అవసరమైన సహాయాన్ని పొందవచ్చు అని అలాగే వెబ్ సైట్ ద్వారా నేరుగా దరకాస్తు చేసుకోవచ్చును అని తెలియ జేశారు. 2024 – 2025 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 90 వేళ సీట్లు అందుబాటులో ఉన్నాయి అని కావున అర్హత కలిగిన వారు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మౌలిక వసతులు ఎక్కడ?

### శని త్రయోదశి సందర్భంగా భక్తులు మండిపాటు



సిద్ధవటం , మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుమలోపల్లి వద్ద వెలిసిన మందగిరి శనీశ్వర స్వామి ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా భక్తులు జిల్లా నలుమూలల నుండి తండోప దండలుగా భక్తులు క్యూ లైన్ లో చేరుకున్నారు. సర్వదర్శనం క్యూలైన్ నిలుపుదల చేసి 150 రూపాయలు డబ్బులు తీసుకొని గంటల తరబడి వేచి ఉన్నామని, బడా బాబులకు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులకు ఉచితంగా వేరే లైన్లో పంపిస్తూ మా దగ్గర డబ్బులు తీసుకుని భక్తులు మనోభావాలు దెబ్బ తినే విధంగా ఆలయ ట్రస్టు భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదని శనీశ్వర స్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సీరియల్ నెంబర్ లేకుండా దర్శనం టికెట్ ఒక పేపర్లో రాసి పంపిస్తున్నారని ఈ డబ్బులు ఎక్కడికెళ్తున్నాయో అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బి.కొత్తకోటలో సాయుధ బలగాల కవాతు



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాలతో బి.కొత్తకోట నగర పంచాయతీలో శనివారం సీఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని బడికాయలపల్లి పంచాయతీలో, అలాగే బి. కొత్తకోట పట్టణంలోని దిగువ బస్టాండు, సంత బజారు, బీసీ కాలనీ, బెంగళూరు రోడ్డు, జ్యోతి బస్టాండు, రంగసముద్రం రోడ్డు, బైపాస్ రోడ్డు, జయశ్రీ కాలనీ, తదితర ప్రాంతాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సూర్యనారాయణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బొజ్జి నాయక్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, నాగరాజు గౌడ్, రెడ్డి హేమంత్, రవి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపస్ ఆధ్వర్యంలో ఆత్మరక్షణపై అవగాహన



రాజంపేట మేజర్‌న్యూస్:స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం వారు గత ఐదు రోజులుగా చేస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ సందర్భంగా శనివారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి ఆయన మిస్టర్ వై.ప్రదీప్ కుమార్ బృందము థైక్వాండ మాస్టర్ గారిచే పాఠశాల విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టైక్వాండ మాస్టర్ వలిమి సుధాకర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ ఆత్మ రక్షణకై పలు సూచనలు చేసి వాటిని ఆ వ్యాయామాలను విద్యార్థులచే తిరిగి ప్రాక్టీస్ చేయించారు. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ శనివారం కొన్ని ఆటలు కార్యక్రమాలు నిర్వహించి వారి మానసిక ఉత్సాహానికి తోడ్పడే విషయంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు డి.లక్ష్మీదేవి, ప్రొఫెసర్ కె.ఆదినారాయణ, వై. ప్రదీప్ కుమార్ ఇతర కళాశాల బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యం కార్యదర్శి డాక్టర్ సి గంగిరెడ్డి, కోశాధికారి సి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి ఎల్లారెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత పై స్పెషల్ క్యాంపు కార్యక్రమాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : సి.ఐ. రామాంజులు




ఖాజీపేట, మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందేనని ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని ఖాజీపేట సి ఐ రామాంజులు తెలిపారు. నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారని. నిరంతర నిఘా ఉంటుందని రాజకీయ పార్టీలు, సామాజిక మాధ్యమాల అడ్మిన్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. ఎవరైనా ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు రెచ్చగొట్టేలా విమర్శలు చేయడం దీనికి ప్రతి విమర్శలు చేయకూడదని రెచ్చగొట్టేలా, శాంతిభహోద్రతలకు విఘాతం కలిగించేలా సామాజికి మాధ్యమాల్లో పోస్టు చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రూపులల్లో ఎవరు పోస్టు చేసినా పోస్టు చేసిన వారితోపాటు గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఖాజీపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామాంజులు తెలిపారు .

## మతసామరస్యానికి ప్రతీక నీలకంఠరావుపేట దర్గా ఉరుసు



రామాపురం మేజర్ న్యూస్: మండలం లోని నీలకంఠ రావు పేట గ్రామ సమీ పంలోని దర్బార్ సాయి నగరంలో వెలసిన దర్గా వద్ద ఉరుసు మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతాయని కమిటీ సభ్యుడు సత్యమయ్య స్వామి, శంకరయ్య స్వామీజీలు చెప్పారు. శ్రీ సద్గురు హజరత్ దర్బార్ ఆలీ షా వలి రహంతుల్లా అలైబాబా శ్రీ జలీల్ మస్తాన్వలి బాబాల ఉరుసు మహోత్సవాలు ప్రతి ఏటా హోలీ పండుగ రోజు నుండి ప్రారంభమవుతాయని నేడు దర్గా వద్ద గంధం మహోత్సవం జరుగుతుందని 25వ తేదీ సోమవారం నాడు జండా మేరవని అదే రోజు రాత్రి బెంగళూరు వారిచే పెద్ద ఖవాలీ జరుగుతుందని మంగళవారం నాడు తహలీల్ మహా నైవేద్యం ఇవ్వబడుతుందని చెప్పారు. ఈ ఉరుసు మహోత్సవాలకు హిందూ ముస్లిం అనే తేడా లేకుండా చుట్టుపక్కల గ్రామస్తులే కాకుండా మండల ప్రజలు జిల్లా ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ ఉరుసు మహోత్సవానికి పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఉరుసుకు వచ్చిన భక్తులకు ఉచితఅన్నదాన కార్యక్రమాలు చేస్తారు ముందు జాగ్రత్తగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉరుసులో బందోబస్తు ఏర్పాటు చేస్తామని రామాపురం ఎస్ఐ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. వచ్చిన భ క్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలలో ఇంటర్ ప్రవేశానికి ధరఖాస్తులు

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశానికి ఆన్ లైన్ ద్వారా ఎంపీసీ,బైపీసీ,ఎంఇసి,సీఈసీ గ్రూప్ లలో ఉచిత విద్య పొందుటకు విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించ బడుతుందని ప్రిన్సిపల్ కవిత తెలిపారు. ఆదర్శ పాఠశాలలలో బోధనామాధ్యమము ఆంగ్లములో ఉంటుందని ఈ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవని ప్రవేశ అర్హతలు సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేక ప్రభత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 10వ తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేయడానికి ముందుగా వివరాలతో కూడిన సమాచారము కొరకు https://apms.apcfss.in/.., https://cse.ap.gov.in/..దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పైన తెలుపబడిన అర్హత పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాత.28.03.2024నుండి 22.05.2024 నెట్ బ్యాంకింగ్ /క్రెడిట్ /డెబిట్ కార్డు ఉపయోగించి గేట్‌వే ద్వారా అప్లికేషన్ రుసుము చెలించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబరు కేటాయించబడును. ఆ జనరల్ నెంబరు ఆధారంగా వెబ్ సైట్ https://apms.apcfss.in.. https://cse.ap.gov.in/.. దరఖాస్తు చేయడానికి రుసుము: ఓసి ,బీసీ లకు రూ. 200/- ఎస్సీ మరియు ఎస్టి లకు రూ.150/- ప్రవేశములు 10వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ఉంటాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు.

## జేబుదొంగలు అరెస్టు రూ.30వేలు నగదు స్వాధీనం : ఎస్.ఐ.



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని బెస్తవీధిలో ముగ్గురు వ్యక్తుల వద్ద జేబు దొంగతము చేసిన నెల్లూరు జిల్లాకు చెందిన ముగ్గురిని అరెస్టు చేయడం జరిగింది. బచ్చు రాము, పసుపులేటి శేఖర్ లను శనివారం పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో కలసి పోరుమామిళ్ల బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 30 వేల నగదును స్వాదినం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. మల్లికార్జున తెలిపారు.

## మిట్స్ కళాశాలలో సర్టిఫికెట్ కోర్స్ ఆన్‌లైన్ పరీక్షలు



కురబలకోట, మేజర్‌న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు విద్యార్థులకు,అధ్యాపకులకు నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) మరియు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అనే పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ ఆన్లైన్ పరిక్షను శనివారం కళాశాలలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షకు 1696 మంది నమోదు చేసుకోగా 1629 మంది హాజరయినట్లు ఆయన అన్నారు.వివిధ సబ్జెక్ట్స్‌లో ఆన్‌లైన్ పరీక్షలను ఎన్‌పీటీఈఎల్ వారు సంవత్సరానికి రెండుసార్లు నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ పరీక్షలలో ఉతీర్ణులు అయిన విద్యార్థులకు ఆన్లైన్ సర్టిఫికెటును ఎన్ పీటీఈఎల్ వారు అందజేస్తారని,ప్రతి ఏటా తమ విద్యార్థులు, అధ్యాపకులు ఈ పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

# 26వ వార్డు ప్రజలు తమను ఆదరించిన విధానం మరువలేనిదని: ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ స్థానిక పురపాలక పరిధిలోని 26వ వార్డు వసంత పేట ప్రజలు తనను ఆదరించిన విధానం మరువలేనిదని ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు శనివారం 26 వ వార్డు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి కోఆప్షన్ సభ్యులు వార్డు ఇంచార్జ్ పాలగిరి ఖాజాతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 26వ వార్డు ప్రజలపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని ఎన్నికల ప్రచారంలో సొంత మనిషిలా తనను ఆదరించారని కొనియాడారు. గతంలో రెండుసార్లు కౌన్సిలర్‌గా పోటీ చేసిన తన సతీమణి రాచమల్లు రమాదేవిని గెలిపించారని తెలిపారు. ఈ వార్డులో తమ కుటుంబం ఎప్పుడు పోటీ చేసిన ప్రజలు తమ వెంటే ఉన్నారని అందుకే వార్డు ప్రజలు అంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి వార్డులో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా 25 కోట్ల రూపాయలు నేరుగా మహిళల ఖాతాలలో నగదు జమ చేశామన్నారు మున్సిపల్ నిధుల ద్వారా సుమారు కోటి రూపాయలతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. వార్డు ప్రజల కు ఎలాంటి అవసరం వచ్చిన స్థానిక నాయకత్వం త్వరితగతిన స్పందిస్తుందని తెలిపారు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను ఎంపీగా అవినాష్ రెడ్డిని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని



ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రత్యర్థి బిజెపి టిడిపి టిడిపి జనసేన కూటమి నాయకుల వ్యాఖ్యలకు ఆయన ఘాటుగా స్పందిస్తూ తనపై విమర్శలు చేయడంలో ఆడలేక మద్దెల దరువు అన్నట్లుగా కూటమి తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తన వల్ల ఏ ఒక్కరు బాధపడిన వారు ఎవరున్నా మీడియా ముందుకు తీసుకురావాలని కూటమి నాయకులకు సవాలు విసిరారు మే 13 న జరగబోవు ఎన్నికలలో ఎవరు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషి చేశారో వారి ఓటు ద్వారా ప్రజలే నిగ్గు తేల్చుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రధాత జగనన్న

### ఎమ్మెల్యే డాక్టర్ సుధా



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని గాండ్ల వీధి ముస్లిం కోట బలిజ కోట వీధులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ శాసన సభ్యురాలు డా సుధా ఎన్నికల దృష్ట్యా ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొన్నారు ఈ విధులలో ప్రతి ఇంటిని తిరుగుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జగనన్న చెప్పిన హామీల కంటే ఎక్కువ శాతం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష మండలం ఉపాధ్యక్షులు సీఎం భాష, మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్ ,రాళ్లపల్లి నరసింహులు, హబీబ్ భాష, కొప్పరపు నారాయణ, దాదాపీర్, వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఊపందుకున్న టిడిపి ప్రచారం



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్, పెద్దమండ్యం మండలంలోని బండ్రేవు పంచాయతీ లోని కేతిరెడ్డివారిపల్లి, కురమరెడ్డిగారిపల్లి, చదివేవాండ్లపల్లి, చెరువుకిందపల్లిలో శనివారం తెలుగుదేశం జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తన భర్త దాసరిపల్లి జయచంద్ర రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి కల్పన రెడ్డి పర్యటించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజలకు ఆమె వివరించారు. అనంతరం కలిచెర్ల టీడీపీ కార్యకర్త ఖాదర్ ఉసేన్ కుమారుడు మహ్మద్ షాకిర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని విషయం తెలుసుకొని అతన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి ,శంకర్ రెడ్డి , నారా గంగాధర్, తుమ్మల మహేశ్వర,చిన్న రెడ్డి భాష, హసీమ్ సాహెబ్ , మోహన,శేషాద్రి, పవన్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం బస్సు యాత్ర విజయవంతం చేద్దాం



బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణం బయనపల్లి యువజన కార్యాలయంలో వైయస్సార్సీపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం అంటూ బస్సు యాత్ర ప్రారంభించనున్నారు, 27వ తేదీ ఉదయం ఇడుపులపాయలో వైయస్సార్‌కు నివాళులర్పించి ఈ యాత్రను ప్రారంభిస్తారని అనంతరం పొద్దుటూరులో భారీ బహిరంగ సభ ఉంటుందని యువత కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ గంగిరెడ్డి, జిల్లా యూత్ వింగ్ సెక్రటరీ ప్రణీత్, వైయస్సార్సీపి మున్సిపల్ యూత్ ప్రెసిడెంట్ పి శ్రీకాంత్ రెడ్డి, యూత్ మెంబర్ జి కృష్ణ రెడ్డి, ఉప సర్పంచ్ నాగిరెడ్డి రవికుమార్ రెడ్డి, ఏ రాంప్రసాద్ రెడ్డి, మరియు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం బహుజనులు ఏకం కావాలి

### జెబిపి పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విఆర్డీఎస్ సురేంద్రారెడ్డి



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : బహుజన రాజ్య స్థాపనకు ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రకులాల్లోని పేదలంతా ఏకం కావాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లుగా రాజ్యాధికారం సాధించిన నాడే బహుజనుల బతుకులు మారతాయని జై బీమ్ రావ్ భారత్ పార్టీ రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సురేంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. 80 శాతం ఉన్న బహుజనులు ఓట్లతో 20 శాతం ఉన్న వాళ్ళు పాలకులుగా మారుతున్న విషియాన్ని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలోని బహుజనుల్లో మార్పు కోసం జై బీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రవణ్ కుమార్ కృషి ఎనలేనిది అని తెలిపారు.అన్ని పార్టీలు దళితులను ఓటు బ్యాంక్ గా వాడుకుంటున్నారు తప్ప దళిత వర్గ సంక్షేమానికి చేసిందేమి లేదన్నారు. రాజంపేట నియోజకవర్గంలో పేదల కోసం సేకరించిన అసైన్డ్ భూముల కూడ అగ్రకులాలకే దక్కాయన్నారు.గత ఐదేళ్లుగా నియోజకవర్గంలోని వీరబల్లి, సుండుపల్లి మండలాల్లో మామిడి రైతులు పంట రాక విలవిలలాడుతుంటే నష్ట పరిహారం ఇచ్చి ఆదుకున్న నాధుడే లేరన్నారు.రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా లక్ష్యం పెట్టుకుని మీ ముందుకు వస్తున్నానని ఒక్క అవకాశం కల్పించి మీ విలువైన ఓటును “కోటు”గుర్తుపై వేసి బలపర్చాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఓటు వినియోగించుకున్నపుడే మనకు ప్రశ్నించే జవాబుతరం వస్తుందన్నారు.నియోజకవర్గంలోని బహుజనులంతా ఏకమై అగ్రకులాలకు చెందిన అవినీతి నాయకత్వాన్ని తరిమికొట్టడానికి సమయం అసన్నమైనదని దానికి పరిష్కారమే మీ విలువైన ఓటు అనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.

## అన్నదాన కార్యక్రమం

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో గత కొన్ని నెలలుగా ప్రతి శనివారం, ప్రతి పౌర్ణమికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కొనియాడారు. శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాల్ దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చూసే అన్నదాన కార్యక్రమాన్ని ఎంతో ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు భగవంతుని ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ సీతంపల్లి రమణ రవిశంకర్ నల్లం యేసునాథరెడ్డి శివ జయచంద్ర బోడెం ప్రసాద్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనేశ్వరిని కలిసిన చిట్వేలి తెలుగు యువత సభ్యులు



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర రాజకీయాలలో తనదైన పాత్రను పోషిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర మంతా సుడిగాలి పర్యటన చేస్తున్న తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని చిట్వేలు తెలుగు యువత సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని యువత నాయకులు వెంకటేశ్వరరాజు, బాలకృష్ణ యాదవ్ తెలియజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ గాడి తప్పిందని ఆంధ్ర రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే ప్రజలు చాలా ఇబ్బంది పడతారని అందుకోసం రాజకీయాలలో ఎప్పుడూ బయటికి రాని తను కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం మండుటెండలను సైతం లెక్క చేయక రాష్ట్రమంతా పర్యటిస్తున్నానని ముఖ్యంగా తెలుగు యువ భాగా కష్టపడి సైనికులు లాగా పనిచేస్తూ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేయాలని ఆమె తెలియజేశారని వారు తెలిపారు.

సూర్య
www.SURYAA.com
గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను
కడప జిల్లా - కడప, కోటిరెడ్డి సర్కిల్, కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, చాపాడు, మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె.
అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం,
సంప్రదించాల్సిన నెంబర్లు : 9177345622, 8897594213, 9491490468

# రజకులకు అండగా ఉంటాం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

### తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడి



మదనపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ విజయానికి రజకులు అండగా ఉంటామని టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తి స్పష్టం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్యతో కలసి రామ్మూర్తి త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో రజకులకు రాజకీయంగా అవకాశం కల్పించిన పార్టీకి,అధినేత చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. మదనపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషాను మెజారిటీతో గెలిపించుకొంటామని తెలిపారు.ఇందులో భాగంగా స్థానిక టమోటో మార్కెట్ యార్డ్ వద్ద మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య,టిడిపి రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులు ముదిమడుగు రామ్మూర్తిలు పార్టీ ఆదేశాలు మేరకు అభ్యర్థి గెలుపు కోసం జాతిని చైతన్య పర్చడంపైన సమావేశమయ్యారు.అనంతరం సిటియం శివ,రమణ, రెడ్డెప్ప, వెంకటా చలపతి, ఎస్టేట్ రమణ, శివ ప్రసాద్, ఆనంద్, గోపాల్ తదితరులతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ఇంటికి వెళ్లి అయనకు గజమాల వేసి,శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం క్రియాశీలకంగా పని చేస్తామని పేర్కొన్నారు.అలాగే రజకులు టిడిపితోనే వున్నారని స్పష్టం చేశారు.రజకుల సంక్షేమం,అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే అన్నారు.అలాగే రజకులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం

### ఆర్ఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్



రాజంపేట, మేజర్‌న్యూస్: రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం రాజంపేట మండలంలోని బోయినపల్లిలో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని, దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అరాచకాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర కోసం అనేక పోరాటాలు చేసినటువంటి ఘనత భగత్ సింగ్ దక్కిందన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఢిల్లీ నడి వీధుల్లో ఎర్ర కాగితాలు పంచుతూ ప్రజల్లో స్వాతంత్రం పై చైతన్యం నింపాడు. దేశ ప్రజల విముక్తి కొరకై బ్రిటీష్ తెల్ల దొరలు వారిని ఎదిరించి వాళ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులుగా యువకులుగా మనం కూడా నాణ్యమైన చదువు కోసం. ఉపాధి కోసం. నిరుద్యోగి యువతీ యువకులు చేయి చేయి కలిపి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి మన హక్కుల కోసం పోరాడాలన్నారు. భగత్ సింగ్ ఆశయాలు కోసం రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆయన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యార్థులు పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ యు నాయకులు కళ్యాణ్. వంశీ. షాకీర్. సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గౌస్ భాష సేవలు ప్రశంసనీయం

### రాజంపేట నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఇమామ్



రాజంపేట మేజర్‌న్యూస్ : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా సేవలు ప్రశంసనీయమని రాజంపేట నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఇమామ్, ఊటుకూరు–2 ఎంపీటీసీ నాగా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జీఎంసి కళ్యాణ మండపంలో సయ్యద్ గౌస్ బాషాను వివిధ మతాల సంఘాల అధ్యక్షులు శాలవాతో సత్కరించి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకులు ,ముస్లిం మైనార్టీ నాయకులు , మండల కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్ బాషా కుల మతాలకు అతీతంగా అందరికీ సహాయం చెయ్యడం అభినందనీయమన్నారు. వివిధ మతాల నాయకులు గౌస్ భాషాను ఘనంగా సన్మానించి గౌష్ భాషా సేవలను కొనియాడారు.కోబా మసీద్ కమిటీ నాయకులు ఆరిఫ్, మహమ్మద్ అలీ, అహ్మద్ శాలవా తో ఘనంగా సన్మానించి ముస్లింలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తున్న గౌస్ బాషాను సన్మానించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.సన్మాన గ్రహీత గౌస్ బాషా మాట్లాడుతూ ముస్లింల సమస్యలను పరిష్కారానికి ఎప్పుడు ముందుంటానని ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కటార్పల్లి మసీద్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా, ఉస్మాన్ నగర్ జుబేర్, నూరు భాష మస్తాన్, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అక్రమ్, ముజఫర్ అహ్మద్, ఇనాయ తుల్లా, మోసిన్ ఖాన్, గౌస్ ఖాన్, రెస్పెక్ట్ మౌలానా, చాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శులు ఎంపిక



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల గ్రామం క్రొత్త వీధికి చెందిన దేరంగుల గురయ్యాను జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, అలాగే పుల్లివీడు పంచాయతీకి చెందిన జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా కె బాబును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది. వీరిని ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి స్వగృహం నందు వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సి.భాష, చెన్ను రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా, పులివీడు సర్పంచ్ రఘునాథరెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, కృష్ణారెడ్డి , ఓబయ్య, నాయబ్. వార్డు నెంబర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి జెడ్పిటిసి రాజీవ్ భాషా మాట్లాడుతూ పార్టీకి బాగా పనిచేసిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని కావున ప్రతి ఒక్కరు పార్టీకి బాగా పనిచేయాలని వచ్చే ఎన్నికల్లో జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, అప్పుడే రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. విద్య, వైద్యం. వ్యవసాయ రంగం లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నదని, గత ప్రభుత్వంలో చంద్రబాబు 660 హామీ ఇచ్చి ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు తెలుగుదేశం, జనసేన ,బిజెపి లు కలసి జగనన్న ముఖ్యమంత్రి కాకుండా చేయాలన్న దురుద్దేశంతో ఉన్నారని, వారు తప్పుడు ప్రచారం చేస్తూ, లేని పోని ఆరోపణలు చేసినను వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

# అరవింద్ కేజ్రీవాల్ అక్రమ అరెస్ట్ హేయమైన చర్య

### ఆప్ మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ సయిద్ రహీం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సిద్ధాంత పరంగా,రాజకీయంగా ఎదుర్కోలేకనే మోడీ బీజేపీ ప్రభుత్వం,ఉద్యమ పార్టీగా ఉద్భవించి పది ఏళ్ళలోనే జాతీయ పార్టీగా అవతరించిన ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ ని అరెస్ట్ చేయడం జరిగిందని,ఇది అత్యంత హేయమైన చర్య,భారతదేశ రాజకీయ చరిత్రలోనే ఇది అతిపెద్ద చీక టిదినని అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయిద్ రహీం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం చేస్తూ నాణ్యమైన విద్య,వైద్యం అందిస్తూ,సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరిగేలా చేయడమే కాకుండా,సామాన్య ప్రజలు కూడా రాజ్యాధికారంలో భాగస్వాములు కావడాన్ని సాధికారం చేస్తూ ప్రపంచమంతటా ప్రశంసలు అందుకున్న గొప్ప నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ అని కొనియాడారు. ఆయన రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్ చాలా విచారకరమన్నారు. మోడీ బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రతి అక్రమ చర్యను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బీజేపీకి బుద్ధిచెప్పి, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ప్రజలే పరిరక్షించుకుంటారని ఆయన వెల్లడించారు.

# మంగళగిరిలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థుల వర్క్ షాప్

### - హాజరైన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్



కురబలకోట, మేజర్‌న్యూస్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టిడిపి -బిజెపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులకు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాపుకు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ఈ వర్క్ షాప్ నిర్వహించారన్నారు.ఇందులో అధినేత చంద్రబాబు నాయుడు,యువనేత నారా లోకేష్ తమ ప్రసంగాలతో అభ్యర్థులలో ఉత్తేజాన్ని నింపారన్నారు.విభేదాలను పక్కనపెట్టి మూడు పార్టీల నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రయోజనాలు,వైకాపా విముక్త ఏపీ కోసమే మూడు పార్టీలు పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు.ఈ పొత్తు రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త చరిత్ర సృష్టిస్తుందన్నారు.నారా లోకేష్,చంద్రబాబు నాయుడు సూచనలు తనకు ఎంతో దోహదపడతాయని ఆమె వెల్లడించారు.

# రాబోయే ఎలక్షన్‌లో అన్ని స్థానలలో పోటీ

### సమాజ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సిద్ధవటం, మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి కనుమల్లోపల్లి వద్ద ఉమ్మడి కడప జిల్లా సమాజ్ వాది జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షులు భవనాసి సుబ్బరాయుడు అధ్యక్షతన సమాజ్ వాది రౌండ్ టేబుల్ సమావేశం విస్తృత కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థులు బరిలో ఉంటారని, పేద బలహీన వర్గాలకు సమన్యాయం చేసే విధంగా అభ్యర్థుల ఎంపికలు ఉంటాయని తెలియజేశారు. ఉమ్మడి కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం నుండి మన పార్టీ విధివిధానాలు ఆకర్షించి కొంతమంది పార్టీలో చేరడం చాలా సంతోషకరమని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. రాబోయే ఎలక్షన్లో ప్రతి ఒక్కరు ఓటు వినియోగించడానికి అధికార యంత్రాంగం కట్టుదిద్దమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప,చిత్తూర్,అనంతపురం,కర్నూల్, ప్రకాశం, నెల్లూరు జిల్లాల అధ్యక్షులు పార్లమెంట్,అభ్యర్థులు,ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్గొన్నారు.

## కొనిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా అసమ్మతినేతల ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసమ్మతినేత జిల్లా సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యం లో శనివారం సాయంత్రం అసమ్మతి నేతలు కార్యకర్తలతో ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము తమ కుటుంబం సంవత్సరాల తరబడి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో మొదలు కొని జగన్మోహన్ రెడ్డి వరకు వైయస్ కుటుంబానికి విధేయులుగా ఉన్నామన్నారు. ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధోరణి నచ్చక, ఆయన కుటుంబ పాలనలో తాము ఇముడలేకే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో విభేదించి బయటకు వచ్చామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం లో రాచమల్లుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే, పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని కోల్పోవాల్సి ఉంటుందని తాము అధిష్టానానికి తెలిపామన్నారు. అయినప్పటికీ అధిష్టానం టికెట్టును రాచమల్లుకే కేటాయించింది అని తాము మాత్రం రాచమల్ల శివప్రసాద్ రెడ్డికి మద్దతు ఇచ్చే సమస్య లేదన్నారు. తనతో పాటు ఉన్న అసమ్మతినేతలు, తమ అభిమానులు, కార్యకర్తలతో భవిష్యత్తు కార్యాచరణ ఎలా అని నిర్ణయించుకోవడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నామని, అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారం లోకి రావడానికి అహర్నిశలుకష్టపడ్డామన్నారు. ఈ సందర్భంలో ఎన్నో కేసులు తమపై నమోదయాయని జైలుకు కూడా వెళ్ళవలసి వచ్చింది అన్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక తమ పార్టీ అధికారం లోకి వచ్చాక రాచమల్లు తమపై అణిచివేత ధోరణిని ప్రదర్శించాడు అన్నారు. ప్రజలలో రాచమల్లు అభ్యర్థిత్వంపై సదభిప్రాయం లేదని, ఆయన అణచివేత ధోరణిని తాము భరించే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. అసమ్మతి కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ రాచమల్లు అభ్యర్థిత్వాన్ని మార్చాలని కోరి నప్పటికీ అధిష్టానం రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కే టికెట్ ఇవ్వడంతో తాము ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించవలసి వచ్చింది అన్నారు. రాజమల్లుకు తప్ప పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామన్నారు. తాము ఏం నిర్ణయం తీసుకున్న అది పొద్దుటూరు ప్రజల మంచి కోసమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ 5 వ వార్డు మురళీధర్ రెడ్డి, కొని రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి, 13 వ వార్డ ఇర్ఫాన్ బాషా, మెట్టుపల్లి లక్ష్మి రెడ్డి, ఎం పి టి సి సౌభాగ్యమ్మ, గిరి, వార్డు మెంబెర్ ఇస్మాయిలా, కొని రెడ్డి వెంకటరమణ రెడ్డి, సూర్య నారాయణ, అనేకమంది వార్డు మెంబర్లు, శివచంద్రారెడ్డి అబిమానులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 29 నుండి శ్రీమహారుద్రయాగ సహిత నవ చండియాగం

**- యోగభోగేశ్వర స్వామి ఆలయ అర్చకులు విశ్వేశ్వర ప్రసాద్**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఈనెల 29వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు మదనపల్లె పట్టణంలోని శ్రీయోగ భోగేశ్వర స్వామి ఆలయంలో శ్రీశత చండి పారాయణ పూర్వక మహా రుద్రయాగ సహిత నవ చండీయాగం మరియు శ్రీలలితాంబ సమేత శ్రీయోగ భోగేశ్వర స్వామి ఆలయ చతుర్విం సంతి ద్విపుష్కర సంప్రోక్షణ మహా కుంభాభిషేకము ఏడు రోజులపాటు 40 మంది వేద ఋత్వికలచే జరుప నున్నట్లు ఆలయ అర్చకులు తుళా విశ్వేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా ఏప్రిల్ నాలుగో తేదీన గురువారం ఉదయం 6 గంటల నుండి నవ చండీయాగం,మహా పూర్ణాహుతి,అనంతరం ఉదయం 10:30 గంటల నుండి 12 గంటల వరకు మిధున లగ్న పుష్కరాంశంలో స్వామివార్ల విమాన గోపురానికి మహా కుంభాభిషేకము జరుగునని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తిభావముగల దంపతులు పాల్గొనాలని, పాల్గొనే దంపతులు ముందుగా ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టణంలోని భక్తులందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు.. - డీఈవో శివ ప్రకాష్ రెడ్డి



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్: పెద్దమండ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరుగుతున్న పదవ తరగతి పరీక్షల తీరును డీఈవో శివ ప్రకాష్ రెడ్డి మరియు డీవైఈఓ పురుషోత్తంతో పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నాయని ఇప్పటివరకు జరిగిన అన్ని పరీక్షలు కూడా సజా వుగా జరిగాయని విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఏర్పడ కుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈసారి విద్యా ర్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అన్నారు .డిఈఓ వెంట సెట్టింగ్ స్క్వాడ్ అధికారులు ఉన్నారు.

## యువతకి స్ఫూర్తి-నిత్య చైతన్య దీప్తి భగత్ సింగ్ - బి.టి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఆనంద్ రెడ్డి




మదనపల్లె,మేజర్‌న్యూస్ : బ్రిటిష్ పరాయి పాలన నుంచి భారతదేశంలో స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం చిరుప్రాయంలో 23 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన భగత్ సింగ్ నేటి విద్యార్థి, యువ జనులకు ఆదర్శప్రాయమని బీసెంట్ థియోసాఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల డాక్టర్ ఆనంద్ రెడ్డి కితాబునిచ్చారు. భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించు కొని శనివారం మదనపల్లి బి.టి.కళాశాలలో ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీ పీడనల నుంచి విముక్తి కోసం జరిగిన పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛా కాంక్షని రగిల్చి, స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే తన ప్రాణాలను దేశ స్వాతంత్ర్యం కోసం అర్పించారని,ఉరితాళ్లను పూలమాలగా స్వీకరించారన్నారని కొనియాడారు. యువతకి స్ఫూర్తి–నిత్య చైతన్య దీప్తి విప్లవ జ్యోతి అని కొనియాడారు. భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు, యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపిం దన్నారు. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా,చరిత్రలో నిలిచిపోయిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు, భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయని చిన్నప్పటి నుంచి విప్లవ భావాలకు ఆకర్షితుడై భగత్ సింగ్ ను ఆయన పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థి,యువత ఆదర్శంగా తీసుకోవాలని వారి ఆశయ సాధనకు కృషి చెయ్యాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవ రెడ్డి,డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శైలజ,డాక్టర్ చెన్నారెడ్డి, ఉత్తన్న, సురేష్ యాదవ్, గంగరాజు, విష్ణు,లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య ఉపాధి ఉద్యోగ సాధన కై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

మైదుకూరు మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ (ఎ ఐ ఎస్ యు) ఆధ్వర్యంలో శనివారం నాడు మైదుకూరు పట్టణంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్లో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ ప్రధాన కార్యదర్శి నాగరాజు లు మాట్లాడుతూ విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాలకై భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలు ను ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆయన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యార్థులు పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రతాప్. నగర అధ్యక్షులు రమణ కార్యదర్శి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ ఆశయాలను సాధిస్తాం... ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్



రాజంపేట, మేజర్ న్యూస్: రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం నాడు రాజంపేట మండలంలోని బోయిన పల్లి లో భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధనలో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని. దేశంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అరాచకాలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. భగత్ సింగ్ 23 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర కోసం అనేక పోరాటాలు చేసినటువంటి ఘనత భగత్ సింగ్ దక్కిందన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఢిల్లీ నడి వీధుల్లో ఎర్ర కాగితాలు పంచుతూ ప్రజల్లో స్వాతంత్రం పై చైతన్యం నింపాడు. దేశ ప్రజల విముక్తి కొరకై బ్రిటిష్ తెల్ల దొరలు వారిని ఎదిరించి వాళ్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులుగా యువకులుగా మనం కూడా నాణ్యమైన చదువు కోసం. ఉపాధి కోసం. నిరుద్యోగి యువతీ యువకులు చేయి చేయి కలిపి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి మన హక్కుల కోసం పోరాడాలన్నారు. భగత్ సింగ్ ఆశయాలు కోసం రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఆయన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో విద్యార్థులు పక్షాన పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ యు నాయకులు కళ్యాణ్. వంశి. షాకీర్. సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు చట్టసభల్లో పదవులు ఇవ్వాలి రాష్ట్ర అధ్యక్షులు విబి భాస్కర్ బాబు



పులివెందుల, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయమిస్తున్న వేళ రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలకు కాకుండా రాష్ట్రంలో ఉన్న విశ్వ బ్రాహ్మణులు కూడా రాజకీయంగా అండదండలుగా ఉన్న మేము మా విశ్వబ్రాహ్మణ సంఘం కి చట్టసభల్లో పదవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నామని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విబి భాస్కర్ బాబు తెలిపారు. శనివారం పట్టణమని విశ్వబ్రాహ్మణ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మా జనాభా అత్యధికంగా ఉందని ఈ సమాజంలో ప్రతి మనిషి బ్రతకడానికి జీవించడానికి కావాల్సినటువంటి ప్రతి పరికరాన్ని సృష్టికర్త విశ్వకర్మ వారసులమై ఉండి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాకు ఇంతవరకు ఎటువంటి పదవి ఇవ్వలేదని చాలా బాధాకర విషయం అన్నారు. రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన పార్టీలు ఏవైతే ఉన్నాయో అన్ని పార్టీలను కూడా మేము హెచ్చరిస్తున్నామని మేము ఒకటే తెలియజేస్తామని ఈ రాష్ట్రంలో సుమారు 25 లక్షలు జనాభా ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణులకు అలాగే రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో పదివేల నుంచి 15 వేల, మరికొన్ని నియోజక వర్గాల్లో 30 వేల పైచీలకు పైన ఓటర్లు ఉన్నటువంటి మాకు కనీసం రాష్ట్ర ప్రభుత్వం చట్టసభలో పదవులు ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ కూడా తమని ఓటు దానికి కోసం వాడుకున్నారే గాని కనీసం ఎన్నికలవేళ మా కులానికి ఇచ్చే మాటలు కూడా కల్లె , బుల్లి మాటలని చెప్పి మా కుల సంఘాలను ఎప్పుడు కూడా రాజకీయంగా అణచివేస్తున్నారని కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని తమకు చట్టసభల్లో పదవులు ఇవ్వాల్సిందని వాళ్ళు డిమాండ్ చేశారు. మాకు అన్యాయం జరిగితే మాత్రం రాష్ట్రంలో ఉన్న ఏ పార్టీ నైనా కూడా ఓడించే శక్తి విశ్వ బ్రాహ్మణలకు ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కో కన్వీనర్ ఆదినారాయణ, పులివెందుల పట్టణ అధ్యక్షుడు వీరాచారి, భీమా చారి , కృష్ణమాచారి, ప్రకాష్ , హరి , శీను , మహేష్ తదితరులు పాల్గొన్నారు.